## మినీ కథ

# క్రీ॥శ॥ 2197



**కె.యస్. చక్రవర్తి**

మోహనరావు వాళ్ళనాన్న ఒడిలో ముడుచుకొని పడుకొని ఉన్నాడు. వెక్కిళ్ళవల్ల అతని శరీరమంతా ఊగిపోతుంది. కుమిలి కుమిలి ఏడుస్తున్నాడు.

అప్పటికే ఆ వార్త దావానలంలా ఊరంత వ్యాపించింది. ఊరు ఊరంతా కదలివచ్చింది కుటుంబయ్య కుటుంబానికి సానుభూతి చూపించడాన్కి.

ఇంటిచుట్టు జనం మూగి ఉన్నారు. తెలియనివారు విషయమేమిటో అడుగుతున్నారు. తెలిసినవారు "దేశం ఏమిటి రాను రాను ఇలా తగలబడిపోతుంది" అని తెగ బాధపడిపోతున్నారు.

మోహనరావు చుట్టు దాదాపు పదిమంది మగవారు చేరి ఓదారుస్తున్నారు. కుటుంబయ్యకూడా లోలోపల కుమిలిపోతూ గుడ్లనీరు కుక్కుకుంటున్నాడు.

మోహనరావు తల్లి రాజమ్మచుట్టు దాదాపు పదిమంది ఆడవారు సమావేశమై ఉన్నారు. వాళ్ళు ఇదే విషయంమీద చర్చిస్తున్నారు. రాజమ్మకైతే కొడుకుని ఈ పరిస్థితికి గురిచేసిన వారిమీద పీకల్దాకా కోపముంది.

మోహనరావు మాత్రం ఏడుపు మానడం లేదు. అపుడపుడు గాడిదలా సకిలిస్తాడు. గుర్రంలా ఓండ్రపెడుతున్నాడు. దుఃఖంతో గుండెలు బాదుకుంటున్నాడు.

అతని వంటిమీద గోళ్ళ రక్కులు... గాయాలు...

ఎవరెంత ఓదార్చుతున్నా దుఃఖం ఆగడ్లేదు మోహనరావుకి. అవును మరిపాపం, ఆ పరిస్థితిలో ఉన్న ఎవరికైనా అంత దుఃఖం వచ్చి తీరుతుంది. అతనికి జరిగిన అన్యాయం ఇటువంటిదా అటువంటిదా మరి.

శుభ్రంగా మరి పది పదిహేను రోజుల్లో పెళ్ళి చేసుకొని కాపురానికి వెళ్ళవలసినవాడు ఇలా అన్యాయంగా...—

ఫ్లాష్ బాక్

"మగవాడు అర్ధరాత్రి స్వతంత్రంగా తిరిగేరోజు రావాలి" అన్న నినాదమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొన్న ఒక స్త్రీబాధిత పురుష సంఘానికి ఆరోజే మోహనరావు ప్రెశిడెంటుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాడు. ఆ సందర్భంగా మిత్రులతోపాటు సెకండ్ షో సినిమాకి వెళ్ళాడు.

సినిమా అయిపోయిన తరువాత ఒంటరిగా వస్తున్నాడు. స్వతహాగా కొంచెం పిరికివాడు అతను. గబగబా నడుస్తున్నాడు. అంతలో వెనుక ఏదో అలజడి. గుండెలు చిక్కబట్టుకొని వెనక్కి తిరిగిచూశాడు.

అంతే

ప్రాన్పడిపోయాడు. తన కాలేజి రౌడిగా పేరుమోసిన సుబ్బలక్ష్మి అతనిని చూసి క్రూరంగా నవ్వింది.

సుబ్బారావు గుండె వేగం పెరిగింది. ఆమె అదే నవ్వుని కంటిన్యూ చేసుకుంటూ దగ్గరకి వచ్చి అతని భుజం మీద చెయ్యి వేసింది.

మోహనరావుకి భయంతో నోటమాట రావడంలేదు.

## మినీ కథ

అంతే.

సడెన్‌గా ఒక చేత్తో అతని నోరు మూసేసింది. అతడిని చేతుల్తో ఎత్తుకొని ప్రక్కనున్న పొదలలోకి లాక్కెళ్ళింది.

గింజుకున్నాడు. అయినా లాభం లేకపోయింది. అతని మానాన్ని అతి లాఘవంగా తీసేసుకుంది. లేచి వెళ్ళిపోయింది. అతడు ఏడుస్తూ చిరిగిన బట్టల్తో చెదిరిన మానంతో ఇంటికి చేరుకున్నాడు.

ఎండ్ ఆఫ్ ది ఫ్లాష్‌బాక్.

ఇక మళ్ళీ అసలు కథ.

రాజమ్మగారు దీర్ఘంగా ఆలోచిస్తున్నారు.

"పోలీసు కంప్లెయింట్ ఇస్తే" ఎవరో ఒక ఉచిత సలహా ఇచ్చారు.

అమ్మో ఇంకేమైనా ఉందా. అసలే పెళ్ళి కావలసినవాడు. అందులోను సంబంధాలు ఖాయపరిచేసుకొన్నాడు. ఇపుడు కంప్లెయింటు ఇస్తే రేపొద్దున ఫలానా అబ్బాయికి ఇలా జరిగింది అని ఇంతింత అక్షరాలతో వేస్తారు. ఇక అపుడు బ్రతకగలమా.

మరెలా! దాన్ని అలాగే వదిలేస్తే ఇటువంటివి మరొక వందన్నా చేస్తుంది.

లాభంలేదు. దానికెలాగైనా సరే బుద్ధి చెప్పాల్సిందే.


ఊరిపెద్దలంతా నిర్ణయించుకున్నారు. సుబ్బలక్ష్మిని బాగా దండించారు. తల్లిదండ్రులను ఆదుపు ఆజ్ఞలలో పెట్టుకోవలసిందిగా ఆజ్ఞాపించారు. మరొకసారి ఇటువంటిదేమైనా జరిగిందంటే ఇక సహించేది లేదని హెచ్చరించారు.

ఆ విషయం ఊళ్లోనే సమాధి అయిపోయేలా చెయ్యగలిగారు.

మోహనరావు పెళ్ళి అనుకొన్నట్టుగానే నిర్విఘ్నంగా జరిగిపోయింది.

సుబ్బలక్ష్మి చేసిన ఘనకార్యానికి ఇపుడు ఆమె కడుపు ఇంత ఎత్తుగా ఉంది. దాన్ని ఎత్తుకొని సగర్వంగా ఆమె వీధిలో నడుస్తుంటుంది.

ఆది చూసినపుడల్లా సుబ్బారావు తన పతనాన్ని తలచుకొని కుమిలిపోతుంటాడు.



## మీరేం చేస్తారు?

*స్రవంతి నెం: 16లో 'మీరేం చేస్తారు'లో ఇచ్చిన*

పెళ్ళిళ్ళు చేసుకోదలచినవారు విధిగా మీ సంతకంతో కూడిన లైసెన్సు పొందాలనే నియమాన్ని ప్రభుత్వం పెడితే?

*విషయానికి ఎన్నికైన సమాధానాలు. మొదటి ఇద్దరికి ఒక్కొక్కరికి పదిరూపాయలు పారితోషికం.*

* ఆనందంగా అంగీకరించి, థాంక్స్ చెపుతాను. పెళ్ళికాబోయే యువతులను ముందుగా ఏటు జడ్ పరీక్షిస్తానని ఒంటరిగా రాత్రి కలుసుకొమ్మంటాను. వారు వచ్చాక తలలోని వెంట్రుక నుంచి కాలిలోని గోరు వరకు నిశితంగా పరీక్షిస్తాను. ఇంకా శరీర భాగంలోని ముఖ్యమైనవన్నీ సరిగా ఉన్నాయో లేదో ప్రాక్టికల్‌గా టెస్ట్ చేసి పంపిస్తాను. ఇకపోతే పురుషులని సెలెక్ట్ చేయడానికి ఇటువంటి వెధవ టెస్ట్‌లు చెయ్యకుండా ఇంటర్వ్యూ పెట్టి వంటవచ్చా? ఉద్యోగం చేయడాని కిష్టపడుతున్నారా? లాంటి ప్రశ్నలడిగి 'వచ్చు', 'ఇష్టం లేదు' అంటే నాకు బాగా కోపరేషన్ ఇచ్చిన అమ్మాయికి, వంటరాదు. ఉద్యోగం చేయాలనుంది అంటే నాకు సరిగా కోఆపరేషన్ ఇవ్వని అమ్మాయికి అంటగట్టి, అప్పుడు లైసెన్సులు మంజూరు చేస్తాను. —ఆర్. వి. కుమార్
సన్నాఫ్ నారాయణ
19-3-82. రంగసాయిపేట
వరంగల్లు

* వెహికల్ లైసెన్సు తంతు, పెళ్ళి లైసెన్సు విషయంలో గనక జరిగితే, ప్రేమద్రైలాగులూ, పడకసీనులు...... వగైరా వగైరా... టెస్ట్‌లో నెగ్గినా పెళ్ళి లైసెన్సు మన చేతి కందేసరికి, కాబోయే భార్యామణి నేను, కేర్ కేర్ మంటున్న ఒక పిడుగును కని జోల పాడుతాం. అందుకని లైసెన్సు జోలికి పోకుండా, ఎంచక్కా ఏ గుడిలోనో దండలు మార్చేసుకొని చిలకాగోరింకల్లా కాపురముంటాం. పెళ్ళిళ్ళ లైసెన్సు అధికారులుగనక చెక్ చేయడానికొస్తే, ఇప్పుడు లర్నింగ్ స్టేజీలో ఉన్నాం సార్ మీకు అనుమానం గనక వస్తే, మా పడక గదికి "L" బోర్డు తగిలించివుంది. వెళ్ళి చూస్తే మీకే అర్థమవుతుందని చెప్పేస్తాను. (మరీ కాదంటే లంచం తప్పదండోయ్!) —సి. సుధాకరరెడ్డి
కేరాఫ్ రామక్రిష్ణారెడ్డి
ఇం.నెం: 22-1-405, కాలిఖబర్
హైదరాబాదు-500024

* ముందుగా మా నలుగురు చెల్లెళ్ళని కాణీ కట్నం లేకుండా పెళ్ళాడేందుకు ముందుకు వచ్చే నలుగురు ఖరీదైన యువకులకు మాత్రమే సంతకం చేసి లైసెన్సు మంజూరు చేస్తాను. ఆ తర్వాత 2 లక్షల కట్నంతో మా తమ్ముడికి భార్య అవటానికి సిద్ధపడ్డ అందాల భరిణెకు సంతకం పెట్టి లైసెన్సు జారీ చేసి మిగతా కేసుల్ని పెండింగు ఫైల్లో పడేస్తాను. దట్సాల్...! —కె. శివలత
(ఉంవపాడు)

* లైసెన్సు కోసం వచ్చిన వాళ్ళ దగ్గరి నుండి లైసెన్సుకు ఐదువేల రూపాయల చొప్పున గుంజుతూ, ఆ విషయం బయట తెలియజేస్తే లైసెన్సు రద్దు చేస్తానని బెదిరించి, బయట మంచి వాడిలా చెలామణీ అయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటాను.

దాంతో 'చాణక్య శపథం' లోని 'సుత్తి వేలు' పాత్రలా నేను, 'ఐదు అంతస్తుల బిల్డింగ్' తీసుకుంటాను. రెండుకార్లు కొంటాను. లైసెన్సు కోసం వచ్చిన ఆడపిల్లల్లో అందమైన అమ్మాయిని చూసుకొని నేనే పెళ్ళి చేసుకుంటాను.

కె. విజయశ్రీనివాస్
(గోదావరిఖని)

* వెంటనే నాపేర స్విస్ బ్యాంకులో ఖాతా ప్రారంభిస్తాను. పెళ్ళిచేసుకోదలచిన ఒక్కొక్కజంట నాసంతకంతో కూడిన లైసెన్సు నిమిత్తం 'ఇంత' మామూలు ఇవ్వాలని నిర్ణయిస్తాను. రిజర్వేషన్ సౌకర్యాన్ని దీనికి వర్తించకుండా చూసి కుల, మతాలతో భేదంలేకుండా అందరూ మామూలు ఇవ్వాలని నిర్ణయిస్తా. మామూలు ఇవ్వలేనివారిని కఠినంగాశిక్షించి బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయిస్తాను.
—ఎ. నాగేశ్వరరావు
(బెంగుళూరు)

* పోనీలెండి దానిని మెడలో కట్టుకోమనలేదు. ఒకవేళ అలాంటిపరిస్థితేతే ఎదురైతే మా శ్రీవారి మెడలోనే కడతాను.
-పి.కె.ఎం.ఎల్.ఎస్. [విజయనగరం]